# ఎన్నికల విధుల్లో టీంవర్క్‌గా పని చేయాలి - కర్నూలు రేంజ్ డిఐజి

**: జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం**
**: జిల్లా ఎస్పీ, భద్రత పరంగా గట్టి చర్యలు చేపట్టాలి ...**

**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల విధులలో అందరు కలిసికట్టుగా పనిచేయాలని కర్నూలు రేంజ్ డిఐజి విజయ రావు పోలీసులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంకు ఆయన వచ్చారు. కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయ రావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా పోలీసు కార్యాలయం(డిపిఓ)లోని సిసికెమెరాల కంట్రోల్ రూమ్‌ను, జిల్లా పోలీసు పరేడ్ మైదానం తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముందుగా పోలీసు గార్డు సిబ్బంది డిఐజికి గౌరవ వందనం చేశారు. తనిఖీలలో భాగంగా డిపిఓలోని అన్ని విభాగాల పనితీరు గురించి డిఐజి గారు సమీక్షించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని సబ్ డివిజన్ డిఎస్పీలు, సిఐల తో డిఐజి, ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. డిఐజి



విజయరావు మాట్లాడుతూ... అందరూ టీమ్ వర్క్‌గా పని చేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుత వాతవరణంలో జరిగే విధంగా చూడాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలి. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి. మద్యం, డబ్బు,బార్డర్ చెక్ పోస్టుల వద్ద అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల రికవరీ, రోడ్డు ప్రమాదాలు, రాత్రి గస్తీ, సెక్టార్ మొబైల్స్, నాన్ బెయిలబుల్ వారెంట్స్, మర్డర్ కేసుల ముద్దాయిల అరెస్టు పెండింగ్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుధాల లైసెన్సుల డిపాజిట్లు, రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని పోలింగ్ లోకేషన్స్, సిసి కెమెరాలు....

2లో

## సరైన నాయకుడు వుంటేనే.. పరిశ్రమలు

**- టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సరైన నాయకుడుంటేనే పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు ప్రాముఖ్యత విద్యార్థుల భవిష్యత్తు అనే అంశంపై ఆయన విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేస్తే కర్నూలు ప్రజలకు ఎలా మేలు జరుగుతుందో టీజీ భరత్ వివరించారు. ఒక పారిశ్రామిక వేత్తగా కర్నూలుకు కంపెనీలు తెస్తానని కర్నూలును విజన్‌తో ఎంతో అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, వైద్యం, ట్రాఫిక్ సమస్యలకు చక్కటి పరిస్కారం చూపిస్తానన్నారు. అర్హులకు సంక్షేమం అందరికి అభివద్ధి ఫలాలు అందించేందుకు ప్రణాళిక ప్రకారం కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. కర్నూలులో తాను గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందరికి మేలు జరుగుతుందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈప్రభుత్వంలో అమలుచేసిన విధానాలను శుద్దిచేస్తామన్నారు. పేదలకు ఎంతో ఉపయోగకరమైన అన్నా క్యాంటిన్లను మళ్లీ అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు సోమిశెట్టి నవీన్, అబ్బాస్, నంద్యాల నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సింగిల్ రోడ్డు హైవే.. నిధులు వృధా..!?

- రూ.7.50కోట్లతో నల్లమల అటవీ ప్రాంతంలో పనులు ప్రారంభం
- మహాశివరాత్రి వేడుకలకు కొనసాగుతున్న పనులు
- ఆర్‌టిసి బస్సులు ప్రయాణికుల సౌకార్యర్థం కోసం నిధులు కేటాయింపు
- కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై అడవి మార్గంలో పనులు
- బిల్లులు రాలేదంటూ వదంతపు మాటలు
- రోడ్డుకు ఇరువైపుల బిలుకు, మట్టి పనులు



**మహాశివరాత్రి పండుగను పురష్కరించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో వాహనాల ద్వారా ఇదే రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సి ఉంది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపుల బిలుకు, మట్టి తోలే పనులను ప్రారంభించనుంది. కోట్లాది రూపాయాలు నిధులు వృదా చేస్తున్నారే తప్పా రోడ్డుకు ఇరువైపుల శాశ్వితమైన పనులను చేపట్టడంలో నేషనల్ హైవే ఆథారిటి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పవచ్చు. నల్లమల అటవీ ప్రాంత మార్గంలో ఎన్‌హెచ్340సి నేషనల్ హైవే రోడ్డు ఉన్నప్పటికి దాదాపు 36కిలో మీటరుల మేర అటవీ మార్గంలో ఇరువైపుల మట్టి, బిలుకు, రోడ్డు రోలర్‌తో క్యూరింగ్ చేసి శివరాత్రిని పురష్కరించు కునేందుకు వెళ్లే భక్తాదులకు వాహనా సౌకార్యార్థం కోసం ఏర్పట్లు చేయాల్సి ఉంది. వర్షాలు పడిన్నప్పుడు బురద మయంలో నే డ్రైవర్ల ఆటు పోట్లు నల్లమలకే ఎరకవుతుంది.**



**ఆత్మకూరు ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** దేశంలోనే జ్యోతిర్లింగలో శైవ క్షేత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్రానికి వాహనాల ద్వారా శివస్వాములు, భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్తారు. నల్లమల అటవీ ప్రాంతంలో నంద్యాల ప్రకాశం జిల్లాల సరిహద్దులైన రోళ్ళపెంట ఘాట్ రూట్‌లో 29కి.మీటరు సరిహద్దు వరకు రోడ్డు పనులను కొనసాగిస్తారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయాల నిధులను కేటాయించిన్నట్లు సమాచారం గత వారంరోజుల నుంచి నల్లమల అటవీ ప్రాంతం మార్గంలో ఈ పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు ఘాట్‌లో వాహానాలకు అంతరాయం లేకుండా ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు ప్రస్తుతం ఈ పనులు నామకువాస్తిగానే కొనసాగిస్తారు. లేకపోతే శాశ్వితంగా అటవీ మార్గంలో వెళ్లే వాహానాలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలి ఉంది. కేవలం మహశివరాత్రి బ్రహోత్సవాలకు వెళ్లే వాహనాదారులకు ఇబ్బందులు లేకుడానే ఈ పనులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ప్రకాశం జిల్లాలోని పెద్దమంతనాల వరకు ఒకరే కాంట్రాక్టరు తీసుకోని పనులు చేపడుతున్నట్లు మరో సమాచారం. ఏదిఏమైన్నప్పటికి ప్రతి సంవత్సరం నేషనల్ హైవే రోడ్డుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయాల నిధులను మట్టిలో పోసిన్నట్లే నిధులను వృదా చేస్తున్నారే తప్పా వాహనాదారులకు రాజాబాట వేయడంలో విఫలం మైందని మరో సమాచారం.

## వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద 479 మంది జంటలకు రూ.4.06 కోట్ల జమ

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**

**నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాల కింద ఐదవ విడతలో అర్హులైన 479 మంది లబ్దిదారులకు రూ.4,06,35,000లు జమచేశామని జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు మరియు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లలకు ఆర్థికసాయం ద్వారా వారికి అండగా నిలుస్తూ అక్టోబర్ నుండి డిసెంబరు 23 త్రైమాసికంలో నూతన



వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు రూ.78.53 కోట్లు లబ్దిదారుల ఖాతాలకు జమచేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టరు, నందికోట్కూర్ ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హాబిబుల్లా, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్,బెస్త సంక్షేమ సంఘ డైరెక్టరు చంద్రశేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, బీసీ కార్పొరేషన్ అధికారి తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతన వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాల కింద జిల్లాలో ఐదవ విడతలో అర్హులైన 479 జంటలకు రూ.4.06 కోట్లు జమచేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 2669 మంది లబ్దిదారులకు రూ.22,31,70,000లు జమచేశామన్నారు. రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు తమ పిల్లలను గౌరవప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్థించేందుకు అండగా నిలుస్తు ఎస్సీ,ఎస్టీ,బిసి, దివ్యాంగులు, భవననిర్మాణ కార్మికుల కుటుంబాలో ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ తోఫా ద్వారా ఆర్థికసాయం అందిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరు, నందికోట్కూరు ఎమ్మెల్యే, మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు, ఎపీఎస్పీడిసిఎల్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్లు, అధికారులు అబ్దిదారులకు చెక్కును అందజేశారు. తదితరులు

## పథకాల అమలులో తండ్రిని మించిన సీఎం వైఎస్ జగన్

**- ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి**
**-మహిళలు సంక్షేమానికి పెద్ద పీట : బుట్టా రేణుక**



**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** నవరత్నాలు అమలులో బాగంగా 4వ విడత ఆసరా సంబరాలలో రూ.3.48 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి,ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక అందజేశారు. మంగళవారం మండల కేంరదమైన గోనెగండ్లలోని 4వ విడుత ఆసరా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ పథకాల అమలులో తండ్రిని మించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసాను కలిపిస్తూ జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.మహిళ ఆర్థిక సాధికారత సాధించినప్పుడు కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు.పేదల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని,ఆయనను మళ్లి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.మహిళలు ఆర్థికంగా ఎదుగుదలతోనే కుటుంబం కూడా అన్ని రంగాల్లో ముందుకు పోతుందని అన్ని అన్నారు.తెలుగుదేశం పాలనలాగా లంచాలకు తావివ్వకుండా నేరుగా మహిళల ఖాతాల్లోకి సంక్షేమం చేరుతుందన్నారు. ఇలాంటి పాలన మనకు చాలా అవసరం కావున రానున్న ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా శ్రీమతి బుట్టా రేణుక పోటి చేస్తుందని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ మహిళలు మహారాణులు కావాలనేదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. అక్కాచెల్లెమ్మల కోసం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చరన్నారు.అనంతరం సేవా పురసా 2రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోనిబాయి, నాగేష్, బుట్టానీలకంఠప్ప,ఎంపీపీ నసురుద్దీన్,గోనెగండ్ల మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, ఎంపీటీసీలు, సర్పంచులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలు ట్రిపుల్ ఐటీ.. జాతికి అంకితం..!

**: సాంకేతిక రంగంలో భారత్‌ను అగ్రగామిగా తయారు**
**: వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ సందేశం**



**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గుట్ట పై ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఈ సంస్థను కర్నూలు జగన్నాథగట్టు కొండపై 151.51 ఎకరాల్లో 296 కోట్లతో ఈ క్యాంపస్‌ను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించింది. ఈ సందర్బంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పంతో భారతదేశాన్ని 2047వ సంవత్సరానికి ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంలోనే ప్రభుత్వ ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీ సెక్టార్లో భారత్‌ను వచ్చే దశాబ్దంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ఐఐఐటిడీఎం కర్నూలును కేంద్ర ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. స్వాతంత్రానంతరం ఎన్నడూ లేనంతగా గత పది సంవత్సరాలలో కేంద్ర విశ్వవిద్యాలయాలు, సెంట్రల్ ఫండింగ్ ఇన్స్టిట్యూషన్‌లు, నవోదయ పాఠశాలలు ఎక్కువగా నెలకొల్పామని చెప్పారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్‌లో భాగంగా ఐఐఐటీడీఎంను కర్నూలులో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి టెక్నాలజీ సంబంధించిన ఇన్స్టిట్యూషన్ వలన భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతూ వందే భారత్ లాంటి రైలును సొంత టెక్నాలజీతో నిర్మించుకోగలుగుతున్నామని తెలి పారు. గత పది సంవత్సరాలలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 12వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అంజాద్ భాష పాల్గొని... అత్యంత వెనుకబడిపోయిన రాయలసీమ ప్రాంతానికి ఐఐఐ టీడీఎంను ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఐఐఐటీడీఎం కర్నూలుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. కర్నూలు లోక్‌సభ మెంబర్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఈ సంస్థ రావటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఇన్స్టిట్యూషన్ ర్యాం కింగ్లో అగ్రగామిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐఐ టీడీఎం చైర్మన్ ప్రొఫెసర్ రంగనాథ్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఇన్స్టిట్యూషన్ అగ్రగామిగా నిల బెట్టడానికి ప్రయత్నిస్తామని తెలి పారు. ఐఐఐ టీడీఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ క్యాంపస్‌ను దేశానికి అంకితం చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రర్ గురుమూర్తి, ఫ్యాకల్టీ, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింహం.. సింగిల్‌గా వస్తుంది..!

**- పందులే గుంపులుగా వస్తాయి..**
**- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోని,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** మా అధినాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సింగిల్‌గా ఎదుర్కొనే దమ్ము లేక పొత్తులతో పార్టీలన్నింటిని కలుపుకుని చెట్టాపట్టాలేసుకుంటూ వస్తున్న పార్టీలన్నింటినుద్దేశించి పందులే గుంపులుగా వస్తాయి.. సింహం సింగిల్‌గా వస్తుందని..నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. మంగళవారం ఆదోని అర్బన్‌కు సంబంధించి 42వార్డులకుగాను మున్సిపల్ మైదానంలో వాలంటీరీ పురస్కారం ప్రభుత్వ కార్యక్రమం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమె మ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా అలంపూర్ మధుసూదన్‌లు హాజరయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆగస్టు 15న వాలంటీర వ్యవస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా సిఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఆనాటి నుండి నేటివరకు ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలకు వారధిగా నిలిచారన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వాలంటరీలు చేసిన సేవలు వర్ణణాతీతమని కొనియాడారు. రేపు జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో పేదల పక్షాన నిలబడి పెత్తందారులను తరిమికొట్టాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ వాలంటరీ సేవలను అవమానించారని అందుకే గత రెండు రోజుల క్రితం ఒక కేసులో ఇరుకున్నారన్నారు. 2019కి ముందు ఒకరికొకరు విమర్శలకు ప్రతి విమర్శలు చేసుకున్న బాబుని తిట్టిన కళా ్యణ్ బాబే..కళ్యాణ్ బాబును తిట్టిన బాబే నేడు మరల ఒకే పంచన చేరారన్నారు. మాట్లాడితే పొత్తులో ధర్మం అంటారని ఇది పొత్తులో ధర్మం కాదు..ఆంధ్రప్రజలు చేసుకున్న ఖర్మ అంటూ విమర్శించారు. రాజకీయాలు ఎంతకు దిగజారిపోయాయంటే తెలుగుదేశం,జనసేన పార్టీని చూస్తేనే తెలుస్తుందన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఇచ్చిన ఒక్క స్కీం కూడా ప్రజలకు గుర్తులేదన్నారు. కానీ స్కిల్ స్కాంలో అవినీతి చేసి జైలుకు వెళ్లిన బాబు అంటే అందరికి తెలుసంటూ రుసరుసలాడారు. ఇక చంద్రబాబు కొడుకు లోకేష్ బాబు అంటా ఎర్ర బుక్కు రాసారంటా..రాసి ఏం చేస్తావ్..ఓడిపోయాక ఇంట్లో కూర్చొని అదే బుక్ పేజీలు తిరగేసుకుని చదువుకోవాలంతే ఈసారి అందరిని కుర్చీ మడతపెట్టి మా జగన్ ఇంట్లో కూర్చోబెడతాడంటూ ప్రసంగించారు. ఇక ఆదోని విషయానికొస్తే ఈ మధ్య కొందరు ప్రెస్‌మీట్‌లో వారి మీటింగులలో ఏడుస్తూ మొసలికన్నీరు పెడుతున్నారన్నారు. ఏడిస్తే అభ్యర్థులు కాలేరు,మొసలి కన్నీరు పెడితే ఆదోని ప్రజలు గెలిపించలేరు ప్రజలకు సేవలు చేసే వారికే మరల ఆదోని ప్రజలు పట్టం కడతారంటూ హితవు పలికారు. ఈసారి కూడా బరిలో నేనే ప్రత్యర్థులు ఎందరు బరిలో ఉన్నా ఆదోనిలో గెలుపు నాదే తగ్గేదేలే..అంటూ ఆదోని విపక్ష నాయకులకు సూటిగా సుత్తిలేకుండ గెలుపు ధీమా వ్యక్తపరుస్తూ సవాల్ విసిరారు. ఇక వాలంటీర్ సేవల విషయానికి వస్తే గతంలో వైసిపి గెలవడానికి కేవలం వైకాపా నాయకులు,కార్యకర్తలు మాత్రమే ఉండేవారని కానీ నేడు నాలుగున్నరేళ్ల వాలంటరీ వ్యవస్థ సేవలు కూడా ఉన్నాయన్నారు. ఈ నాలుగున్నరేళ్ల మీ సేవలకు మీ పాదాలకు నీళ్లు పోసి కడిగిన తక్కువే అంటూ వాలంటరీల సేవలనుద్దేశించి కొనియాడారు. అనంతరం సేవావజ్రలో ఇద్దరికి,సేవారత్నలో ఐదుగురికి, సేవా మిత్రలో 587మందికి శాలువాలతో సత్కరించి వాలంటరీ పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత,వైస్ చైర్మన్ నరసింహులు, వైస్ చైర్మన్ మహమ్మద్ గౌస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు,మున్సిపల్ అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే

**వెలుగోడు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మించిన సహకార సంఘం భవనాన్ని ఎమ్మెల్యే శిల్పా, కె.డి.సి.సి.చైర్ పర్సన్ విజయమనోహరి ప్రారంభించారు. అంతకు ముందు సహకార సంఘం అధ్యక్షులు వంగాల నాగేశ్వరరెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి మేళతాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పరిపాలన సౌలభ్యం కోసం రూ.30లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. రైతులకు మహిళకు సొసైటి ద్వారా ఋణాల సేవలు పొంద వచ్చునని, రాజకీయాలకు అతీతంగా సొసైటి ద్వారా మొక్కజొన్న, కొనుగోలు రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. అంతేకాక రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులను ఖరీఫ్, రభీ సీజన్‌లో అంధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, యం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పులజైపాల్, సహకార బ్యాంక్ మేనేజర్ నారాయణరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వంగాల వెంకట్రామిరెడ్డి, నాయకులు దేశం తిరుపతిరెడ్డి, సయ్యద్‌సులేమాన్, నందిరెడ్డి, రామిరెడ్డి, ఇలియాస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నంద్యాల జిల్లా విద్యాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలను డి.ఇ.ఓ.సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించి వారికి పదవ తరగతి పరీక్షల మీద ముఖ్యమైన సలహాలు,సూచనలు చేశారు. అలాగే ప్రమరీ మరియు సబ్‌జెక్టు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరవ తరగతి విద్యార్థిని ఒకరిని అడాప్ట్ చేసుకొని టోయెఫెల్‌కు సంభంధించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలించిన పత్ర కులస్తుల కళ.. అండగా నిలిచిన మంత్రి బుగ్గన

**ప్యాపిలి పిబ్రవరి20, ప్రభాతవార్త:** దశాబ్ద కాలంగా చేసిన పోరాటలకు పలితం లభించి పత్ర కులస్తుల కళ సహకారమైంది. సంచార జాతులలో వెనకబడిన కులాలలో పత్రకులం ఒకటి. చాలమందికి ఇతర ప్రాంతాలలో పత్రకులం ఉందని తెలియదు. పూర్వం పత్ర కులస్తులు అడవిలో కర్రలు అమ్ముకుని జీవించే వారని ప్రచారంలో ఉంది. పత్ర కులస్తులకు ప్రయోజనాలు కలిగించే విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి పరిపాలనలో ప్రత్యేక జీవోను తీసుకుని వచ్చారు. బిసి డి కింద కోనసాగుతున్న బిసి ఏలోకి చేరుస్తూ జారీ చేసిన జీవోలో వంద యూనిట్ల వరకు విద్యుత్తు రాయితీలు ఇవ్వాలని ఉన్నప్పటికి ఎక్కడ కూడ అమలు కాలేదు. జీవో అమలు కోసం దశాబ్దకాలంగా పత్ర సంఘం నాయకులు శ్రమిస్తున్నారు. సమస్యలను జోన్నగిరి సర్పంచ్ సరోజమ్మ దృష్టికి రాష్ట్ర నాయకులు హనుమంతునాయుడు, శ్రీనివాసులు నాయుడు, నంద్యాల జిల్లా అధ్యక్షులు ఉప్పల పాటి మద్దేశ్వరయ్యలు తీసుకుని వెళ్ళారు. పత్ర కులస్తుల సమస్యలను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకోని వెళ్ళడంపై సాధ్యాసాధ్యాలు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. మంత్రి బుగ్గన జోక్యంతో పత్ర కులస్తులకు ప్రతి కుటుంబానికి వంద యూనిట్ల వరకు విద్యుత్తు ట్రాన్స్‌కో అధికారులు రాయితీని కల్పిస్తున్నారు. ధరఖాస్తులు చేసుకున్న వారం



దరికి విద్యుత్తు రాయితీలను అమలు చేస్తామని అధికారులు తెలిపారు.దళితుల తరువాత విద్యుత్తు రాయితీలను పత్ర కులస్తులు పోందుతున్నారు. ఉద్యోగాల భర్తీ, ఉన్నత విద్యా సంస్ధలలో రిజర్వేషన్లను పోందడానికి వీలు రావడంతో పత్ర కులానికి చెందిన వారు విద్యావంతులుగా మారే అవకాశాలు పెరిగాయని చెపుతున్నారు. ప్యాపిలి మండలంలోని చంద్రపల్లె, హుసేనాపురం, పిఆర్.పల్లి గ్రామాలలో పత్ర కులస్తులు ఉన్నారు. ఎటువంటి ఖర్చు లేకుండ దశాబ్దం కాలంగా ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించిన మంత్రి బుగ్గన రాజారెడ్డికి, సర్పంచ్ జోన్నగిరి సరోజనమ్మకు పత్ర కులస్తులు దుశ్శాలువలతో సత్కరించారు. తమ సమస్యను పరిష్కరించి ప్రయోజనాలను కల్పించిన ప్రభుత్వానికి అండగా నిలుస్తామని పత్ర కులస్తులు ప్రకటించారు.

# మరొకరికి పునర్జన్మ ఇవ్వడమే అవయవదానం - మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి

- వెల్దుర్తిలో అవయవదాత పావనిలతకు అశ్రునివాళి
- అవయవదాత కుమార్తె జ్యోత్స్న భవిష్యత్తుకై

కర్నూలు ఐఆర్‌సిఎస్ ఆధ్వర్యంలో నిధుల సేకరణ...



**వెల్దుర్తి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త**
తన అవయవాలతో మరొకరికి పునర్జన్మ ఇవ్వడమే అవయవదానం అని మాజీ ఎంపిపి, గ్రామపెద్దలు బొమ్మన దశరథరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో సాయంత్రం తెలుగుతల్లి సర్కిల్ వద్ద అవయవదానం చేసిన శ్రీమతి పావనిలతకు ఐఆర్‌సిఎస్, హెల్పింగ్‌హ్యాండ్స్, మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో అశ్రునివాళి అర్పించారు. ఈ సందర్భంగా అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో బ్రెయిన్‌డెడ్‌అయిన శ్రీమతి పావనిలత తన అవయవాలు దానం చేస చాలా మందికి ప్రాణదాతగా నిలిచిందన్నారు. ఆమె భౌతికంగా చనిపోయిన ఆమె అవయవాలతో బతికే ఉందన్నారు. అయితే ఆమె భర్త కిడ్నీ వ్యాధితో ఇదివరకే చనిపోగా ఈ దంపతులకు చిన్న కుమార్తె జ్యోత్స్న అనాధగా ఉంది. ఆమె ఉజ్వల భవిష్యత్తుకు నిధులు సేకరించేందుకు కర్నూలు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తిలో నిధుల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఆ చిన్నారి పేరుపై అడ్వకేట్‌తో జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి క్యూర్ కోడ్ ఏర్పాటుచేశారు. దీంతో మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి తన వంతుగా నగదును వారికి అందిస్తామన్నారు. అదేవిధంగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరి సింహానాయుడుతో పాటు తన మిత్రులతో, ఆర్యవైశ్య ప్రముఖులు చాటకొండ సత్యం, ఏ. కిరణ్, ఎన్. వి. ఎస్. వెంకటేష్, పలువురు ఆ చిన్నారికి తన వంతుగా సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్. రఘునాథరెడ్డి, మండల సెక్రటరీ కె. పి. ఆచారి, హెల్పింగ్‌హా ్యండ్స్ సొసైటీ అధ్యక్షులు వి. యం. హారిసింహానాయుడు, ఏఎస్పై బాలక్రిష్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు శేషన్న, సుంకన్న, శ్రీనివాసులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం హరినాథ్, గఫూర్, ఉపాధ్యాయులు అల్లబకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఖాదర్‌బాష, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్ ట్యాంక్‌లను పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు



**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనెగండ్ల, అలువాల ఎస్‌ఎస్ ట్యాంక్‌లను మంగళవారం ఆర్ డబ్ల్యుఎస్ క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు శివకు మార్, సాంబయ్య పరిశీలిం చారు. ట్యాంక్‌లో నీరు ఎంత ఉంది. వచ్చే వేసవికి ఈ నీరు సరిపోతుందా లేదా, ఎన్ని మోటర్‌లు ఉన్నాయి, విద్యుత్ కనెక్షన్ ఎలా ఉంది, సక్రమంగా నీటి పథకాలను విద్యుత్ సరఫరా అవుతుందా లేదా అని పరిశీలించారు. క్లోరినేషన్ గ్యాస్ ఉన్నాదా అలాగే రికార్డులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న ఎస్‌ఎస్ ట్యాంక్‌లను వారు పరిశీలిస్తున్నారు. అందులో బాగంగా గోనెగండ్ల, అలువాల గ్రామాల లో ఉన్న ట్యాంక్‌లను పరిశీలించారు. వేసవిలో తాగునీరు సమస్య రాకుండా చూసుకోవాలని కోరారు. ఇతరత్ర ఏమైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ మురళినాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని సి. మల్లికార్జున విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న బి. మానస అనే విద్యార్థిని గుంటూరులో జరుగుతున్న 33వ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సుగూరప్ప, జాయింట్ కరస్పాండెంట్ భరత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆ విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని వారు చెప్పారు. విద్యార్థిని ఎంపిక పట్ల మేనేజ్‌మెంట్ సభ్యులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలి



**ఆదోని, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని యుటిఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్షులు సునీల్ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం యుటిఎఫ్ పట్టణ శాఖ సమావేశం యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించకుండ మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేసిన ఎలాంటి ప్రయోజనం లేదని మున్సిపల్ ఉపాధ్యాయులు వివక్షకు గురవుతున్నారన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉందననా న్నరు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లికార్జున, జగన్‌మోహన్, రుషి, కేశవ్, చక్రపాణి, నాగేష్, విష్ణువర్ధన్, ఇమ్రాన్, సాదిక్‌హుస్సేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు



**హొళగుంద, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో కొండ గుహల్లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు వసంతోత్సవం కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఈ నెల 13వ తేదీ నుండి కంకణాధారణతో ప్రారంభమైన రథోత్సవ ఉత్సవాలు మంగళవారం వసంతోత్సవంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. వసంతోత్సవంలో భాగంగా శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆకుపూజ, మహామంగళారతి, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి ఆలయ పూజారులు ఊరేగింపు నిర్వహించారు. ఈ వసంతోత్సవంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతదేశంలో వాలంటీర్ల వ్యవస్థ ఆదర్శం - జెడ్పీటీసీ పుల్యాల దివ్య



**పగిడ్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** భారతదేశంలోనే వాలంటెరీవ్యవస్థ ఆదర్శమనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. ఐకెపి భవనంలో మంగళవారం వాలంటీర్లకు వందన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థద్వారా ప్రతి సంక్షేమపథకం ప్రజలకు అందుతుందన్నారు. వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు ప్రతిఇంటికి వాలంటీర్లు అందజేస్తున్నారన్నారు. ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందవనీ, అనర్హులకు అందుతాయన్నారు. వాలంటరీ వ్యవస్త నిర్వీర్యమైపోయేఅవకాశంవుందన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు ప్రాణాలను సహితం లెక్కచేయకుండా తమ విదులను అంకితభావంతో పనిచేశారనీ జెడ్పీటిసి పుల్యాలదివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. నందికొట్కూరు వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ధారా సుదీర్ మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు మరువలేమనీ వాలంటీర్లను ఆయన అభినందించారు. ఎంపిడిఓ కవిరాజు మాట్లాడుతూ మండలంలో 174మందిలో ఇద్దరు రాజీనామా చేశారనీ, 172మంది పనిచేస్తున్నారన్నారు. వారి సేవలను గుర్తించి 5మందికి సేవారత్న, 167మందికి సేవామిత్ర ప్రశంసాపత్రాలతోపాటు సేవారత్న 5మందికి ఒక్కరికి రూ. 30వేలు, సేవామిత్ర 167మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున నగదు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, రమేష్‌నాయుడు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతోనే గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం



**చాగలమర్రి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** మండలంలోని గొడిగనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆలమూరు క్లస్టర్ వైద్యాధికారి డాక్టర్ సుల్తానా, శాంతిరామ్ జనరల్ ఆసుపత్రి చిన్న పిల్లలు, గర్భవతులు, స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ వర్షిణి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పత్తి నారాయణ, సర్పంచ్ సంజీవరాయుడులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలకు వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వైద్య పరీక్షల్లో 304 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 32మందికి కంటి పరీక్షలు చేయగా 42 మందికి ల్యాబ్ టెస్టులు నిర్వహించి సంబంధిత వ్యాధులకు చికిత్స నిర్వహించారు. మరో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం వివిధ ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరిగింది. ఏడు మంది స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పోషకాహారం తక్కువగా ఉన్నందున వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సూర్యనారాయణరెడ్డి, గ్రామ కార్యదర్శి దస్తగిరి, సంజీవరాయుడు, రమేష్, ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, బాలస్వామి, ఫార్మాసిస్ట్ నరసింహులు, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యసిబ్బంది ఉన్నారు.

## నిధుల సేకరణకై స్పందించిన చిన్నారులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :** అవయవదానం చేసిన శ్రీమతి పావనిలత కుమార్తె చిన్నారి జ్యోత్స్న ఉజ్వల భవిష్యత్తుకు నిధుల సేకరణకై కర్నూలు ఐఆర్‌సిఎస్ ఆధ్వర్యంలో అవయవదాన అవగాహన కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సంస్థలకు పిలుపునిచ్చింది. దీంతో పట్టణానికి చెందిన చిన్నారులు షేక్. అర్షద్, షేక్. అర్హాన్‌లు స్పందించారు. తాము దాచుకున్న హుండీని పగులగొట్టి అందులోని నగదు రూ.1 వెయ్యి రుపాయలను హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి. యం. హారిసింహానాయుడుకు మంగళవారం అందించారు. ఆయన ఆ నగదును జ్యోత్స్న అకౌంట్‌కు పంపి జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్. రఘునాథ్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతోరఘునాథరెడ్డితో పాటు హరిసింహానాయుడు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు ఆ చిన్నారులను అభినందించారు. జిల్లాలోని పెద్దలు, యువకులు, విద్యార్థులు తమ వంతుగా అవయవదాత కుమార్తెకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఈశ్వరయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంఎస్‌లో నూతన కమిటీ ఎన్నిక



**పత్తికొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎంఎంఎస్‌లో నూతన కమిటీ ఎన్నిక పాత ఎంఎంఎస్ పాత ఓబిలను తొలగించి కొత్త ఓబిలను ఎంపిక చేయడం జరిగింది. ఎంఎంఎస్ నూతన అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయురాలు సాయి లక్ష్మి, కోశాధికారి సుశీలమ్మలను ఎంపిక చేశారు. పత్తికొండ మండల మహిళా పొదుపు సంఘాలలో అభివృద్ధి, మహిళలు ఉపాధి పథకం తమ పథకాలు అభివృద్ధి చేసుకోవడం కోసం మహిళలు తమ గ్రూపుల ద్వారా ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలతో మహిళలు ఎంతో అభివృద్ధి చెందాలని ఏపిఎం మధుబాబు మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సంఘాల గ్రూపులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**బేతంచెర్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** గంగపుత్రుల ఆరాధ్య దైవమైన భీష్మ ఏకాదశి వేడుకలను మంగళవారం స్థానిక గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్యాలయం నందు అధ్యక్షులు ఎల్లయ్య, కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో భీష్ముడి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాభారతంలో కౌరవులు, పాండవులకు ఆదర్శప్రాయుడిగా ఉన్న భీష్మాచార్యుల అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగన్న, మద్దిలేటి, టైలర్ రమణ, పురుషోత్తం, మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన గంగపుత్రులు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామి ఆలయానికి వేలాల ద్వారా రూ.4.13లక్షల ఆదాయం

**బేతంచెర్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి హక్కుభుక్తములైన ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ పరిధిలోని పొలాలకు మంగళవారం నిర్వహించిన వేలంపాట ద్వారా రూ. 4.13లక్షల ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు, ఆలయ చైర్మన్ బి. సీతారామచంద్రుడులు తెలిపారు. స్వామివారి ఆలయానికి చెందిన 48 ఎకరాల వివిధ సర్వే నంబర్లలోని భూములకు బహిరంగ వేలం నిర్వహించగా ఇందులో పాల్గొన్న రైతులు 2024-2025 నుండి 2026-2027 వరకు సాగుచేసుకునేందుకు రైతులు పోటీపడ్డారు. రూ. 4.13లక్షలకు దక్కించుకోవడంతో గతం కన్నా రూ. 1.88లక్షలు అధిక ఆదాయం చేకూరినట్లు వారు తెలిపారు. అయితే 48ఎకరాల భూమి రూ. 4.13లక్షలకు వేలంపాటలో రైతులు దక్కించుకోవడం కేవలం రూ. 8,604లు ఎకరా భూమి కౌలుకు దక్కించుకున్నట్లయింది. దీనిని చూసిన పలు ప్రజా సంఘాల నాయకులు, రైతులు గట్టుచప్పుడు కాకుండా వేలంపాటలు నిర్వహించడం వల్లే ఈ తక్కువ ధరకే వేలంపాట దక్కిడం జరిగిందని దీని వల్ల దేవస్థానానికి రావాల్సిన ఆదాయానికి గండిపడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## 22న ఉచిత మెగా వైద్యశిబిరం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి సదన్ ఆడిటోరియంలో ఈనెల 22న ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కీ. శే. పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా సమితి అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మంగళవారం వెల్లడించారు. నంద్యాలకు చెందిన శాంతిరామ్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లతో ఈ మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోగులకు భోజన సదుపాయాన్ని కూడా ఏర్పాట్లు చేసినట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి వెల్లడించారు.

## టెట్, డిఎస్సీ నిర్వహణ పిటిషన్లు హైకోర్టు పరిధిలో

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా టెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణను ఏపీ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఎజ్జీటీ పోస్టుల భర్తీకి డిఎడ్ విద్యార్థులే అర్హులు. కానీ ప్రభుత్వం బిఈడి అభ్యర్థులను కూడ అనుమతించడాన్ని తప్పుపట్టిన ఏపీ హైకోర్టు సీజే ధర్మాసనం తప్పుబట్టింది. సుప్రీంకోర్టు 2018లో ఇచ్చిన అదేశాలకు వ్యతిరేకంగా ఈప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిందని విద్యార్థుల తరుపున ప్రముఖ న్యాయవాది జె శ్రావన్‌కుమార్ వాదించారు. అభ్యర్థులకు సరిపడ సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారని హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్‌కు సరైన విధానాలు పాటించడం లేదని పేర్కొన్నారు. గతంలో డిఎస్సీ పరీక్షల నిర్వహణకు రెండు నెలలు సమయం ఇచ్చారని ఇప్పుడు ఎందుకు తొందరపడుతున్నారని కోర్టు ప్రశ్నించింది. అభ్యర్థులకు సరిపడా సమయం విద్యార్థులకు ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. మార్చి 14న టెట్ ఫలితాలు ప్రకటించి డిఎస్సీకి మార్చి 15న పరీక్షలు నిర్వహించడంపై విద్యార్థులు అందోళన వ్యక్తం చేస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలపడంతో దీంతో కోర్టు విచారణ బుధవారానికి వాయిదా వేసింది.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత సచివాలయ వ్యవస్థను గ్రామ, వార్డు వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ, వార్డు వాలంటీర్లు అయా సచివాలయ పరిధిలో కేటాయించిన ఇళ్ళకు సంబంధించి అర్హులైన వారికి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు వారి గడప చెంతకు చేరుస్తు గ్రామ, వార్డు అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల సేవలను గుర్తించి వారి ఉత్తమ సేవలను గాను సేవ మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అనే పురస్కారాలను ప్రోత్సాహక నగదును అందజేసి గౌరవంగా సన్మానించడం జరుగుతుంది. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను గుర్తించి సేవా పురస్కారాలను, నగదులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి చేతులు మీదుగా అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, వార్డుల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్న వాలంటీర్ల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి ప్రతిఏడాది సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను అందిస్తు ప్రోత్సాహక నగదును అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న లబ్దిదారుల కళ్ళల్లో ఆనందాన్ని, సంతృప్తిని అందిస్తున్న వాలంటీర్ల సేవలు ప్రశ ంసనీయమని పేర్కొన్నారు. వాలంటీర్లను లబ్దిదారుల ఇంటి వ్యక్తులుగా గుర్తించి వారికి తగిన గౌరవం, అభిమానాన్ని అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో గ్రామ వార్డు సచివాలయాల అభివృద్ధికి వాలంటీర్లు కృషిచేయాలని లబ్దిదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ప్రహల్లాదరెడ్డి, ఏంపీపీ అర్థర్ సైమన్, ఎంపీటిసిలు, సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే



**వెలుగోడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక మండ పరిషత్ కార్యాయంలో జరిగిన వై. యస్. ఆర్. అసరా నాలుగవ విడుత సంబరాలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా సంక్షేమ పథకాల డబ్బులన్ని ముఖ్యమంత్రి నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేస్తున్నారని, ఇఛ్చన ప్రతి మాటను నెరవేర్చిన వ్యక్తి జగన్ అని తెలిపారు. 2014లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక వాగ్దానాలు చేశాడని అందులో ఒకటి కూడా చేయలేదని వీటిని మహిళలు గమనించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అందరు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే పొదుపు మహిళలకు ఆసరా కింద మంజూరు అయిన రూ. 7,26,66,875 చెక్‌ను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దండి -కడప ఆర్జేడికి వినతి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని జరిగిన జరుగుతున్న అవకతవకలపై విచారణ చేసి న్యాయం చేయాలని జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు కె సతీష్‌కుమార్, ఆర్జేడి రాఘవరెడ్డిని కోరారు. డిఈఓ నుంచి ఆర్జేడిగా పదోన్నతి పొందిన రాఘవరెడ్డిని అభినందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో విద్యాశాఖలో అనేక అవకతవకలు జరిగాయని అనేక ఫిర్యాదులు అధారాలతో చేయడం జరిగిందన్నారు. న్యాయపరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని ఆర్జేడి హామి ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమాలో నాగసుందరి, సుబ్రమణ్యం, శంకర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## రూ 25వేల కోట్లు ప్రభుత్వ వెంటనే చెల్లించాలి-గువ్వల

**నంద్యాల, పిబ్రవరి 20, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలోఉన్న ఉద్యోగులకు చెల్లించాల్సిన అప్పు రూ 25వేల కోట్లు వెంటనే చెల్లించాలని ఎపి యన్‌జిఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాద్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి డిమాండు చేశారు. మంగళవారము రాష్ట్ర వ్యాప్తంగా యన్‌జిఓలు అన్ని జిల్లా కేంద్రాల్లో దర్నా చేపట్టారు. ఈసందర్భముగా దర్నాలో పాల్గొన్న మాజీ ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం ఉద్యోగులపై నిత్యము కక్షసాదింపు చర్యలు చేస్తున్నదని చెప్పారు. దర్నాకు దిగిన చల్లో అమరావతి అన్న పోలీసులను రంగ ప్రవేషము చేయించి వారిపై దాడులు చేయించడము ఎక్కడి వారిని అక్కడ అరెస్టులు చేయడము చేస్తున్నదని చెప్పారు. మాకు సంబందించిన బకాయిలు చెల్లించమని అడిగితే తప్పా అంటు ప్రశ్నించారు. పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి చెప్పి మాటలు ఎలా మరచి పోతారు. అదికారములోకి వచ్చిన గంటలోనే సిపియస్‌ను రద్దు చేసి పాత పెంచను విదానము ప్రవేష పెట్టుతానని చెప్పాడు. దానిని ఇంత వరకు నేరవేర్చ లేదన్నారు. సిపియస్ రద్దుకు దీక్షలు చేసిన దర్నాలు చేపట్టిన చర్చలు అంటు పిలువడము వాటిని మద్యలో కట్ చేయడము తప్పు చేసింది శూన్యమని చెప్పారు. ఈ ప్రభుత్వం ఉండేది మహా అంటే 50 రోజులు మాత్రమే ఇప్పటికైన మీరు చెప్పిన దానికి ఉద్యోగులకు నేరవేర్చాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల మండలాల యన్‌జిఓ సంఘం అధ్యక్షులు మునిస్వామితో పాటు యన్‌జిఓ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో టీంవర్క్‌గా పని చేయాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** ఫ్యాక్షన్ గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ... నేరాలను, రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించాము. ఎన్నికలను ప్రశాంత వాతవారణంలో జరిగే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన చోటు చేసుకున్నా వెంటనే టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, డిఎస్పీలు విజయ శేఖర్, శివనారాయణ స్వామి, సీత రామయ్య, ట్రైనీ డిఎస్పీ భావన, సిఐలు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాల్లో పాల్గొన్న టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని సంకల్‌బాగ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షికోత్సవ బ్రహోత్సవాలు స్వామివారికి చక్రస్నానంతో వైభవంగా ముగిశాయి. ఈనెల 10వ తేదిన ప్రారంభమైన బ్రహోత్సవాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ చేసి ప్రారంభించారు. పదిరోజుల విశేష పూజ కార్యక్రమాల అనంతరం మంగళవారం స్వామివారి వార్షిక బ్రహోత్సవాలను స్వామివారి చక్రస్నానం కార్యక్రమంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజు జరిగే స్వామివారి చక్రస్నానం సందర్భంగా ఆకాశంలో గరుధ పక్షి ప్రదక్షిణలుచేయడం అనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే స్వామివారి చక్రస్నానం సందర్భంగా గరుధ పక్షి ప్రదక్షిణలు చేయడాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడానికి సహకరించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## భీష్మ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయండి



**కొత్తపల్లి,పిబ్రవరి20,ప్రభాతవార్త :** భీష్మ ఏకాదశి వేడు కలు విజయవంతం చేయాలని కాకనూరు పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు.ఆయన మంగళవా రం కొలనుభారతి క్షేత్రాన్ని దర్శించుకుని అమ్మవారికి పుష్పార్చన,కుంకుమార్చన,మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం నుంచి రెండు రోజుల పాటు కొలను భారతి క్షేత్రంలో జరిగే భీష్మ ఏకాదశి వేడు కల ఏర్పాట్లను పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండ చేస్తామన్నారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భీష్మ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలన్నారు.

## వాలంటీర్లే సంక్షేమ పథకాల వారధులు: దారా సుధీర్



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని నందికొట్కూరు నియోజకవర్గం వైకాపా అభ్యర్థి ధారా సుధీర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం వాలంటీర్లకు పురస్కారాల ప్రధానోత్స వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర, సేవారత్న,సేవావజ్ర పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధీర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు మూల స్థంభం వాలంటీర్ వ్యవస్థ అని ఆయన అన్నారు. విన్నూత పద్ధతిలో సమాజాన్ని అభివ ృద్ధి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి తాను రాజకీయాల వైపు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం, ప్రతి కార్యక్రమం వాలంటర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరవ చేస్తూ రాష్ట్రంలో బెస్టు అడ్మినిస్ట్రేషన్ అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, ఈఓపిఆర్‌డి చక్రవర్తి, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి,వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలేశ్వరరెడ్డి, ఎంపిపి సువర్ణమ్మ, సర్పంచులు నాగిరెడ్డి,మోటు బాలయ్య, ఈదుల ఈశ్వరరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జేఏసి కన్వీనర్ నాగార్జున రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, తరుణ్‌కుమార్ రెడ్డి, నర సింహయాదవ్, వినయ్, సుదాకర్, హరిక ృష్ణ, దినేష్, వాలెంటర్లీ పాల్గొన్నారు.

## నేటి నుండి జరిగే ప్రజాపోరును విజయవంతము చేయండి



**నంద్యాల, హస్పటల్,పిబ్రవరి 20, ప్రభాతలవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేఖ విదానాలను ఎండ గట్టుతూ నేటి నుండి ప్రజా పోరు కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు నంద్యాబిజేపి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు చెప్పారు. మంగలవారము సాయంత్రము నంద్యాల పార్లమెంటు పార్టి కార్యాలయంలో విలేకర్ల సమావేషము నిర్వహించారు. ఈ సందర్బముగా అబిరుచి మధు మాట్లాడుతూ నేటి నుండి 29 వరకు ప్రజా పోరు కార్యక్రమము నిర్వహిస్తున్నామని చెప్పారు ఇందులో అని న్ గ్రామాలలో ఈ పోరు కార్యక్రమము నిర్వహించనున్నామని చెప్పారు. ఇందులో వైసిపి ప్రభుత్వం చేస్తున్న విదానాలను ఎండ కట్టడానికి సిద్దమైనామని చెప్పారు. కావును ఈకార్యక్రమము విజయవంతము చేయాలని కోరారు.

## చంద్రపల్లె ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**ప్యాపిలి పిబ్రవరి20(ప్రభాతవార్త):** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో మంగళవారం రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మ నిర్వహించారు. గ్రామానికి చెందిన 294 మందిని వైద్యులు పరిక్షించి మందులను అందించారు. ఈ సందర్బంగా సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మ మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమాన్ని విస్మరించిన వైకాపా ప్రభుత్వం



**కోడుమూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో దళిత సంక్షేమాన్ని విస్మరించారని జిల్లా మాల మహనాడు ప్రధాన కార్యదర్శి మునుస్వామి విమర్శించారు. మంగళవారం కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా దళిత సంక్షేమానికి వినియోగించాల్సిన నిధులను వైకాపా ప్రభుత్వం పక్కదారి మళ్లించిందని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తే దళితుల ఆదుకునా ్నట్లా అని ఆయన ప్రశ్నించారు. విగ్రహం పేరుతో కోట్లాది రూపాయల నిధులను మాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న దళిత మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారారు తప్పా దళితుల సంక్షేమం కోసం పాటు పడేవారు లేరన్నారు. వైకాపా సభల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నా..నా.. అంటూ సామాజిక వర్గాలను తలుచుకోవడం తప్ప సామాజిక వర్గాల జీవితాలు గత ఐదేళ్లల నుంచి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు బనాయించడం తప్ప రాష్ట్రంలో ప్రజా పాలన సాగడం లేదన్నారు. వైసీపీ సభలలో కూడా విలేఖరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి వైకాపా ప్రభుత్వ పాలనకు వచ్చే ఎన్నికల్లో సామాజిక వర్గాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని సాగనంపితేనే రాష్ట్రంలో దళితులకు సంక్షేమం సాధ్యమవుతుందన్నారు.

## ప్రపంచమంతా కంప్యూటర్ విద్యతోనే మనుగడ



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేడు ప్రపంచమంతా కంప్యూటర్ చుట్టే నడుస్తుందని ఈ కంప్యూటర్ యుగంలో విద్యలేనిదే ఏ ఉద్యోగానికి అర్హత సాధించలేరని అందుకు ప్రతి విద్యార్థి కంప్యూటర్ ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని రాయలసీమ యూనివర్శిటి ఉప కులపతి వైస్‌ఛాన్సులర్ ప్రొఫెసర్ బి సుధీర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని నంద్యాల శ్రీరామకృష్ణ పిజి కళాశాల యందు నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే అంశాలపై సెమినార్ ద్వారా చర్చించారు. కళాశాల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, సెక్రెటరీ విజయకుమారి, డైరెక్టరు హేమంతరెడ్డి,ఎస్టేట్ మేనేజరు ప్రగతిరెడ్డి, కంప్యూటర్ విభాగ సమన్వయకర్త డా.యూవిఎస్ కుమార్‌ల అధ్వర్యంలో కళాశాలలో కంప్యూటర్ విద్యయొక్క నూతన ల్యాబ్‌లను ఆవిష్కరించారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ ఒకనాడు కంప్యూటర్ అంటేనే తెలియని రోజుల్లో విద్యార్థులు విద్యను అభ్యసించారని నేడు ఈకళాశాలలో 700 కంప్యూటర్లతో నూతన సాఫ్ట్‌వేర్ విధానాలతో విద్యార్థులందరికి కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తేవడం చేసిన కృషిని యూనివర్శిటి ఉప కులపతి అభినందించారు. కంప్యూటర్ విద్య ద్వారా ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఉద్యోగాలు లభించే అవకాశాలు అధికంగా ఉనా ్నయని వీటిని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ విద్య ద్వారా ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని సంపాదించుకొని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. కంప్యూటర్లు రోజు రోజుకు అప్‌డేట్ అవుతున్నాయని వాటిని కూడ విద్యార్థులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్యతో పాటు వెంకటరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పెట్రోల్‌బంకు వెనుక చోరీ



**పత్తికొండ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** పట్టణంలోని సవారమ్మ కాలనీ ఆదోని రోడ్డులో గల పాత పెట్రోల్ బంకు వెనకాల కురువ అనసూయమ్మ ఇంట్లో సోమవారం అర్థరాత్రి చోరీ జరిగింది. కురువ అనసూయమ్మ భర్త కురువ హనుమంతులు సోమవారం సాయంత్రం ఊరికి వెళ్లడాన్ని గమనించిన దొంగలు రాత్రి 12గంటల సమయంలో ఇంట్లోకి చొరబడి 12 తులాల బంగారం,రూ.50వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మంగళవారం క్లూస్ టీం ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడం జరిగింది. సిసిటివి ఫుటేజ్,ఫింగర్ ప్రింట్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

## గోస్పాడు మండలంలో రూ.5 కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం - ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని తేళ్ళపురి, రాయపాడు గ్రామాల్లో రూ.5 కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులు మంగళవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. మండలంలోని తేళ్ళపురి గ్రామం నుండి నంద్యాల బొమ్మలసత్రం వరకు బిటి రోడ్డును ప్రారంభించారు. అలాగే తేళ్ళపురిలో అసైన్డ్‌భూములను రిజిష్టర్ పట్టాలుగా 93 మందికి 84.42 ఎకరాలు పంపిణి చేపట్టారు. రాయపాడు గ్రామంలో ఎన్నో సంవత ్సరాల నుండి అపరిస్కృతంగా ఉన్న మంచినీటి సమస్య రూ.40 లక్షల వ్యయంతో నూతన బోరు, పంప్‌హౌస్ పైపులైన్ ఏర్పాటు చేశారు. అలాగే తేళ్ళపురి, కూలురు గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కోటి 20 లక్షల అంచనా వ్యయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి త్వరలో పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ప్రహాల్లాదరెడ్డి, ఎంపీపీ అర్థర్‌సైమన్, సర్పంచ్ రామేశ్వరమ్మలు పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తేళ్ళపురి నుండి నంద్యాల బొమ్మలసత్రం వరకు ఉన్న రోడ్డును నూతనంగా రూ.4కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. రాయపాడు గ్రామంలో ఎన్నోసంవత ్సరాల నుండి తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రెండు కిలోమీటర్ల నుండి నీటిని పైపు లైన్ ద్వారా తీసుకువచ్చి గ్రామప్రజల దాహార్తిని శాశ్వతంగా పరిష్కరించామన్నారు. తేళ్ళపురి కూలురు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారం కొరకు ప్రభుత్వానిఇకి రూ.కోటి 20 లక్షల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నాఉ. త్వరలో నిధులు మంజూరు చేయించి తాగునీటి సమస్యల పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, పెద్ద వెంకట సుబ్బారెడ్డి, నమాల వెంకటేశ్వర్లు, గాండ్ల విజయభాస్కర్‌రెడ్డి, గాండ్ల రాజశేఖర్, బాణ వెంకటసుబ్బారెడ్డి తేళ్ళపురి వైసీపీ నాయకులు నారాయణ, అనిదెలా, లోకేష్, అన్నయ్య, అనిదెల ప్రసాద్, సుధాకర్, కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**వెలు ్దర్తి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో మంగళవారం భీష్మఏకాదశి వేడుకలను బెస్త సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.పట్టణ సమీపంలోని గంగమ్మ అమ్మవారి ఆలయం నుంచి భీష్ముని చిత్రపటాన్ని ట్రాక ్టర్‌లో ఉంచి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు.చెక్కభజన,కోలాటాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామమంతా తిరిగారు.అనంతరం గంగమ్మ అమ్మవారికి, భీష్ముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం అక్కడకు వచ్చిన వారందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో బెస్త సంఘం కమిటీ సభ్యులు చంద్రశేఖర్,ఏసిఎం కిట్టు,జి.రమణాచలం, రమేష్,బాలాజీ,మద్దిలేటి,లక్ష్మన్న,తిరుమల్,వెంకటేష్, యల్లరాముడు, నాగమధు,మురళి,శ్రీనివాసులు,మహేష్,బెస్తశంకర్ ,వెల్దుర్తి బెస్త కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే సీసీ రోడ్లకు మహర్ధశ



**చాగలమర్రి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్,మండల పరిషత్ నిధులతో బీసీ కాలనీలో వేస్తున్న సీసీ రోడ్ల పనులను మూర్తి నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వరికూటి సుబ్బరాయుడు,గిరిరాజు,గుర్రప్పలు పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి,సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు.అందువల్లనే గ్రామంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులతో శరవేగంగా సీసీ రోడ్లు వేయడం జరు గుతుందన్నారు.ఈ పనులే అభివృద్ధికి తాలుకాలో నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అక్కమ్మతోట రామకృష్ణ



**కౌతాళంరూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** మండలంలోని పొదల కుంట గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు మల్లేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అక్కమ్మతోట రామ కృష్ణ, నబిసాబ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు.

## గ్రంధాలయంలో సభ్యత్వం పొందిన మదర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు



**ఆవుకు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఆవుకు పట్టణంలోని ప్రాంతీయ గ్రంథాలయంలో మదర్‌మోడల్ స్కూల్ విద్యార్థులు సభ్యత్వం పొందారు. ఈకార్యక్రమం లైబ్రేరియన్ రాందాస్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర ్బంగా మదర్‌మోడల్ స్కూల్ కరస్పాడెంట్ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయం అంటే పుస్తకాలు అన్ని ఒకచోట ఉండే భవనం మాత్రమే కాదని చరిత్రను వారసత్వాన్ని, చైతన్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించే వేదిక అని ఆయన తెలియజేశారు. కానీ ప్రస్తుతం ఉన్న తరాలు పుస్తక పఠనంపై అసక్తి తగ్గిపోయిందని సామాజిక మాధ్యమాల ప్రభావంతో గ్రంథాలయానికి వెల్లడం ఏ కొద్దిమంది అభిరుచిగానో మిగిలిపోయిందని ఆయన తెలిపారు. యువతలో పిల్లల్లో పుస్తకపఠనంపై అసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మదర్‌మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ఉపాధ్యాయులు మద్దిలేటి, విజయ్, కొండన్న, జోసఫ్ బాలదస్తగిరి, మనోహార్ విజయ్‌కాంత్ మరియు ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## 29న కర్నూలులో వికలాంగుల సింహగర్జన



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా కేంద్రంలో ఈనెల 29వ తేదీన నిర్వహించే వికలాంగుల సింహగర్జన మహాసభ కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్ చేతులమీదుగా వికలాంగులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విట్టా రమేష్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ అభివృద్ధికై ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉటాయన్నారు. వికలాంగుల విషయంపై ప్రభుత్వం ఆలోచించి వారి అభివృద్ ్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘాల జేఏసీ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి ఈరన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్, నాయకులు రామదాస్, కాంతరాజు, రాజు, మల్లికార్జున పాల్గొన్నారు.

## దాతల సహాయం కొరకు ఎదురుచూస్తున్న క్రీడాకారులు



**ఆలూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని నరసింహ, రసూల్,విజయ్ అనే క్రికెట్ క్రీడాకారులు గత పదిరోజుల కిందట మద్దికెరలో జరిగిన సూపర్ సెవెన్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుతంగా ఆడి సత్తా చాటారు. అలాగే క్రికెట్ స్టేట్ సెలక్టర్లు వీరి ప్రతిభను గుర్తించి జిల్లా నుంచి వీరి ముగ్గురిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున సెలెక్ట్ చేశారు. తదనంతరం వీరు 27-2-2024న హిమాచల్ ప్రదేశ్ సిమ్లా నగరంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి వెళ్లాలి వీరి కుటుంబాలు కటిక పేద కుటుంబాలు కనుక ఆదరించే వారి కోసం..దాతల సహాయం కోసం.. ఎదురుచూస్తున్నారు. వీరి ప్రయాణపు ఖర్చులు మరియు క్రీడా సామాగ్రి ఖర్చులు కలిపి ఒక్కొక్కరికి రూ.12వేలు ఖర్చు రాబోతున్నదని ముగ్గురికి కలిపి రూ.36వేలు ఆదరించే వారి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పోటీలో సత్తా చాటి కర్నూలు జిల్లా, ఆలూరు తాలుకకు,రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని క్రీడాకారులు తెలియజేస్తున్నారు.

## వాలంటీర్లు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



**చాగలమర్రి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,కులగణన,జగనన్న ఆరోగ్య సురక్ష లాంటి సర్వేల్లో కాలయాపన చేస్తే,ప్రజల నుండి ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని ఎంపిడివో సూర్య నారాయణరెడ్డి హెచ్చరించారు.మంగళవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో సమీక్షా నిర్వహించారు.ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు అలసత్వం చేయడం వల్ల కులగణన సర్వే చాలా తక్కువగా జరిగిందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,నవరత్నాలు,ఇతర పథకాలు ప్రజల వద్దకు చేర్చే విధంగా నిర్లక్ష్యం వహించకుండా వాలంటీర్లు పనిచేయాలన్నారు.వారికిచ్చిన పనిని ఫిర్యాదులు అందకుండా చూసుకోవాలన్నారు.అలసత్వం వహించిన వాలంటీర్ల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామ కార్యదర్శి దస్తగిరిని ఆదేశించారు. ఎన్నికల విధులకు దూరంగా ఉండాలన్నారు.సచివాలయ సిబ్బంది వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు.విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ వైసీపీ సీనియర్ నాయకుడు ఎంపిటిసి పత్తి నారాయణ,గ్రామ సర్పంచ్ సి.సంజీవరాయుడు,నానబల సంజీవరాయుడు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జొన్నగిరికి నేడు ఎమ్మెల్యే రాక..

**తుగ్గలి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి నేడు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నారని ఆ పార్టీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ జొన్నగిరిలో సాయంత్రం 4గంటలకు వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులు వైఎస్సార్ ఆసరా పథకాన్ని పొదుపు సంఘాల మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని కావున మండలంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉద్యమ ఆశయాల కోసమే జీవితాని కొనసాగిస్తా

ప్రముఖ వైద్యులు నాగన్న

కులాలతో రాజకీయం చేయడం సరైందికాదు

దేశంలో రాజ్యాంగ బద్ధంగా కులమధ్య చిచ్చు

ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీలను విభజిస్తూ

పాలిస్తున్న పాలకులు

ప్రజా శ్రేయోస్సుకోసమే పాటు పడతా

సీమ రైతన్నల కోసం ఉద్యమ బాట

సిద్దేశ్వరం అలుగు నిర్మాణం సీమకే జీవనాడి



**ఆత్మకూరు ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** దేశంలో రాజ్యాంగ బద్దంగా పరిపాలన కొనసాగించాల్సిన పాలకులు కులాలమధ్య రాజకీయ చిచ్చు పెడుతూ ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీలను విభజిస్తూ పాలిస్తున్న పాలకులను నయవంచన చేసే ఉద్యమ బాటలు వేసేందుకు నేటి యువతరం ముందుకు రావాల్సిన పరిస్థితి అసన్నమైంది. రాయలసీమ ప్రాంతంలో ఎన్నో దశాబ్దాలుగా పాలకులు రాజ్యాల కోసం పాలిస్తుంటే రాజకీయ ముసుగులో పీటాల కోసం పాకులాడే పరిపాలకుల నిర్లక్ష్యదోరణితో సీమ రైతన్నల కల చిరస్థాయిగా మిగిలిపోయింది. ఒక్కప్పుడు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టేందుకు 2016 సంవత్సరంలో వందల సంఖ్యలో రాయలసీమ ప్రాంతంలోని ప్రజలు రైతులు, స్వచ్ఛందంగా సాగునీరు, త్రాగునీరు కొనసాగించేందుకు ఉద్యమ బాట చేపట్టారని గుర్తుచేశారు. ఈ ఉద్యమం పాలకుల రాజ్యాధికారంలో అట్టడుగన ఉండిపోయి చివరకు సీమకు జీవనాడి లాంటి సిద్దేశ్వరం అలుగు ఎప్పటికి పూర్తి చేసుకునే ప్రసక్తి లేదని మేదావులు చర్చించుకుంటున్నట్లు వివరించారు. ఏదైన సాధించాలంటే ఐక్యమత్యంతో కలిసి పోరాడితే అందరికి ఉపయోగం ఉంటుంది. ఉతారాంధ్ర తెలంగాణ, రాష్ట్రాలు సంవృద్దింగా అభివృద్ది చెంది చివరకు రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు - నంద్యాల, చిత్తూరు, కడప, అనంతాపురం జిల్లాల తో పాటు కొత్త జిల్లాలను కలుపుకోని రాయలసీమ రాబోయో బావి తరాలలో ఎడారి ప్రాంతంగా మారే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు వివరించారు. తన జీవితంలో ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ వైద్య వృత్తిలో పలు సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోని వైద్య వృత్తిలో ఉంటూ ఉద్యమ ఆశయాల కోసమే తమ జీవితాని ముందుకు కొనసాగిస్తున్నానని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరగబోయో రాజకీయ ఎన్నికల్లో కులాలతో ఓట్లను లెక్కెస్తున్న రాజకీయ పార్టీ నేతలకు ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీలతో ఇతర కులాల వారు కలసి దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్దంగా తమ హక్కులను సాధించుకునే విదంగా ముందుకు వచ్చిన్నప్పుడు దేశానికి నిజమైన ఉద్యకారుడూ బిరుదు వస్తుందని వివరించారు. సత్య శోధక్ పార్టీని స్థాపించి బిసిల అభూన్నతికి పాటుపడే విదంగా అనేక ఉద్యమ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చట్టాలపై అవగాహాన కల్పిస్తూ మేదావులు, విద్యా వంతులు ప్రజలకు సేవలు అందించే ఎంతో మంది విశ్లేషకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తునే ఉన్నామని వివరించారు. త్వరలో జరగబోయో రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ గడిచిన సమయాని వృదా చేయకుండా ప్రజా శ్రేయోస్సు కోసమే స్వచ్ఛందంగా ప్రజలు ముంగిట ఉంటూ వైద్య వృత్తి ద్వారనే అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసేందుకు ఊపిరి ఉన్నంత వరకు కొనసాగిస్తునే ఉంటానన్ని ప్రభాతవార్తతో సోమవారం ప్రత్యేకించి పలు విషయాలను తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించండి



**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నంద్యాల ప్రభుత్వా సుపత్రి, వైద్యకళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు అధికారులను కలిసి కోరారు. ఈమేరకు మంగళవారం కార్మికశాఖ అధికారిణికి, ఆస్పత్రి సూపరెండెంట్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్, ఏడీలకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు, సుశీలమ్మ, తులసమ్మ, సులోచనలు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు గత మూడునెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఇచ్చినా నాలుగు, ఐదునెలలకొకసారి ఇస్తున్నారని ఇలా ఇవ్వడం వల్ల కార్మికుల జీవనం ఎలా గడుస్తుందని వారు ప్రశి ్నంచారు. అలాగే కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని సెలవు దినాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఈవిషయాలపై మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వంతో చర్చించి త్వరలో జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మికురాళ్లు రమణమ్మ, గుండు లక్ష్మి, రాణి, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల హక్కులకై 29న ముస్లిం మైనార్టీల మహాగర్జన..!



**ఆదోని,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీల హక్కుల సాధన,వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడడం కోసం ఈ నెల 29వ తేదీన పట్టణంలోని మసూదియా ఉర్దూ పాఠశాల ఆవరణలో సాయంత్రం 5గంటలకు మహాగర్జనను నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ భాషా తెలిపారు. మంగళవారం మసూదియా పాఠశాల ఆవరణలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు రాష్ట్రంలో 70వేల ఎకరాలు, జిల్లాలో 30వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యిందన్నారు. భూఆక్రమణదారుల కబంద హస్తాలలో ఆస్తులు ఉన్నాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటికీ రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నాయని తమను ఆర్థికంగా రాజకీయంగా ప్రోత్సహించడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండ వక్ఫ్‌బోర్డు ఆస్తులను అన్యాక్రాంతం కాకుండ కాపాడుమని విద్య,వైద్య రంగాల్లో ప్రాధాన్యత ఇస్తామని తమ మేనిఫెస్టోలో చేర్చిన వారికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో వందలాది కోట్లాది రూపాయలు విలువ చేసే వక్ఫ్‌బోర్డు భూములు అక్రమాలకు గురయ్యాయని వాటిని కాపాడడమే తమ లక్ష్యమన్నారు. ముఖ ్యంగా ఈ పోరాటం కేవలం ఒకరోజుతో ఆగిపోదని కర్నూలు నుంచి ఢిల్లీ దాకా పోరాడతామని ప్రతిగ్రామ గ్రామాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేవుడు తనకు ఆయుష్షు ఇచ్చిన ప్రకారం తన చివరి శ్వాసవరకు ముస్లిం మైనార్టీల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని మహబూబ్ భాషా స్పష్టం చేశారు. ఈ మహాగర్జనకు జిల్లాలోని నలుమూలల నుంచి ముస్లింలంతా భారీగా తరలివచ్చి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ ్యంగా ఈ సంస్థ ప్రభుత్వానికి ముస్లింలకు వారధిగా పనిచేస్తుందని ముస్లింల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎఫ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ రోషన్,వ్యాపారవేత్త ఉమ్మి సలీం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం కావాలని ప్రత్యేక పూజలు



**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపీ సీఎం చంద్రబాబు గెలవాలని అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి బీవీ జయనాగేశ్వరరెడ్డి టీడీపీ టికెట్ సాధించి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ మంగళవారం మండల తెలుగుయువత ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు చింతాలముని నల్లారెడ్డి స్వామి దేవాలయంలో 101 టెంకాయలు దేవునికి సమరి ్పంచారు.అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రావాలని బీవీ ఎమ్మె ల్యే కావాలని పూజలు చేస్తున్నట్లు వారు తెలి పారు. టీడీపీ నాయకులు తిరుపతయ్య నాయుడు,బేతాళ బడే సాహెబ్, నూర అహ్మద్, రామాంజినేయులు, అడ్వకేట్స్ చంద్రశేఖర్ ,వెంకటేశ్వర్లు,భారతం రహంతుల్లా,ఎర్రబాడు శ్రీనివాసులు ,కులుమాల రాముడు,ఒంటేదుదిన్నె రమేష్‌ఆచారి,హెచ్ కైరవాడి పెద్దయ్య, రాజేష్,మదీనా, ఐరన్‌బండ భాషా, జయ ంపాల్, సురేష్‌నాయుడు,కొత్తింటి ఫకృద్దీన్ టీడీపీ పాల్గొన్నారు.


**ఎమ్మిగనూరు పురపాలక సంఘం, ఎమ్మిగనూరు.**

ఆర్.ఓ.సి.నెం. 1/2021/ఏ1, తేదీ : 20/02/2024

**మునిసిపల్ మార్కెట్ల వేలం నోటీసు**

ఎమ్మిగనూరు మునిసిపల్ కౌన్సిల్ వారి మునిసిపల్ వారపు మార్కెట్టు **తేదీ.01-04-2024 నుండి 31-03-2025** అర్ధరాత్రి వరకు రుసుము వసూలు చేసుకొని హక్కుకు గాను బహిరంగ వేలం తేదీ. **23-02-2024న ఉదయం 11:00 గంటలకు** మునిసిపల్ ఆఫీసు నందు కమీషనర్ గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు ఈ క్రింద తెలిపిన మార్కెట్ల ధారావత్తు మొత్తములను డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించి వేలము నందు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

| వ.నెం. | అంశం | ధరవత్తు మొత్తం రూ॥లలో |
|---|---|---|
| 1 | వారపు మార్కెట్టు | 3,46,500/- |

ఇతర వివరములకు రెవెన్యూ విభాగము నందు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు,
ఎమ్మిగనూరు పురపాలక సంఘం

# స్టేట్ బ్యాంకు కాలనీలో ఉన్న భూమిలో బోర్డు పాతిన మున్సిపాల్టి

**వార్త ప్రభావము**



**నంద్యాల, ఫిబ్రవరి 20,ప్రభాత వార్తప్రతినిధి :** నంద్యాల స్టేట్ బ్యాంకు కాలనీలో ఉన్న మున్సి పాలి ్ట స్థలము కబ్జాకు గురి అవుతుండముతో వార్త ప్రదాన ముగా విషయాన్ని ప్రచురించింది .దీనికి స్పందించిన మున్సిపాల్టి ఎట్టకేలకు మున్సిపాల్టి భూమిని స్వాదీనము చేసుకుంది.వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలోని స్టేట్ బా ్యంకు కాలనీ ప్రాంతము 2313 సర్వే నెంబరు సంబందించి స్థలము దాదాపు 14.63 ఎకరాలు దాకా ఉంది. ఈ భూమిలో 2.60 ఎకరాలు కబ్జాకు గురి అవుతున్న విషయముపై వార్త ప్రదానము ఎత్తి చూపింది.అలాగే స్థానిక మీడియి కూడా దీనిపై దుమ్మెత్తి పోసింది.అలాగే కబ్జాలవిషయాలను తెలుగు దేశం మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి, వైసిపిరెబల్ నాయకుడు గోకుల్‌రెడ్డితో పాటు వామపక్షాలు, ఇతరుల కమీషనరు దృష్టికి తీసుకుని రావడముతో ఎట్టకేలము మున్సిపాల్టి కమీషనరు స్పందించి రాత్రి సమయంలో అక్కడ హద్దులను చూపిస్తు బోర్డు ఏర్పాటు చేశారు.

# మూగ చెవిటి చిన్నారులకు వినికిడి యంత్రం అందజేత



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని 32వ వార్డుకు చెందిన మూగ చెవిటితో బాధపడుతున్న చిన్నారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.4.50 లక్షల వ్యయం గల వినికిడి యంత్రాన్ని మం గళవారం నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టు మూగ చెవిటితో బాధపడుతున్న చిన్నారికి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా కాంక్లియర్ ఇంప్లిమెంట్ అపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. కొని ్న కారణాల వల్ల చిన్నారికి ఏర్పాటుచేసిన వినికిడి యంత్రం పనిచేయకపోవడంతో చిన్నారని తల్లి స్థానిక కౌన్సిలర్ ఎద్దుల మనోరంజని దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వినికిడి యంత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. చిన్నారి తల్లి మాట్లాడుతూ తనకు ఇద్దరు సంతానం కలుగగా ఆ ఇద్దరు పుట్టుకతోనే మూగ చెవిటి వారని ఇటువంటి స్థితిలో తాను బాధపడుతున్న సందర్భంలో డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ ద్వారా చిన్నారులకు విలువైన ఖర్చుతో కూడిన అపరేషన్ చేయడం జరిగిందన్నారు. వినికిడి లోపం నుండి బయటపడిన చిన్నారులు చక్కగా చదువుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వేలాల ద్వారా యాగంటికి రూ.5లక్షల ఆదాయం



**బనగానపల్లె, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** మండలంలోని యాగంటిలో శైవక్షేత్రం లో మంగళవారం నిర్వహించిన వివిధ వేలాల ద్వారా ఆలయానికి రూ.5 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆల య చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలి పారు.ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణకై దేవాదాయశాఖ ప్రత్యేక అధికారి నాగప్రసాద్ పర్యవేక్షణలో ఈ వేలాలు నిర్వహించినట్లు తెలిపారు.యాగంటిపల్లెకు చెందిన రామనాథరెడ్డి అనే వ్యక్తి వేలం హక్కు దక్కించుకున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలియజేశారు.

# ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యం..!

**:- తెదేపా సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు ఎల్లార్తి మల్లికార్జున**



**ఆలూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యమని తెదేపా సీనియర్ నాయకు డు,ప్రజాసేవకుడు ఎల్లార్తి బోయ మల్లికార్జున అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలో తన అనుచరులతో కలిసి తెదేపాను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడమే తన లక్ష్యమన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి కావాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుని నియోజకవర్గంలోని తాగు,సాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించుకుందామన్నారు. ఆలూరు పట్టణంలో తెదేపా పార్టీని గెలిపించాలని ప్రజలను కోరగా ఆయనకు ప్రజలు,తెదేపా క్యాడర్ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఎల్లార్తి తిమ్మప్ప,రవికుమార్,వెంకటేష్,మంగయ్య,శేఖన్న,భీమా,కాంత,వెంకట్,నాగరాజు,నవీన్,మోహన్,శేఖర్, అంజి, అశోక్,ప్రతాప్,గురుస్వామి,శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌తో చిరు వ్యాపారులు అభివృద్ధి చెందాలి -ఎమ్మెల్యే



**వెలుగోడు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ ద్వారా చిరు వ్యాపారులు అభివద్ధి చెంది ఆర్థికంగా బలపడాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో రైతు బజార్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేకు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇక మీదట రైతులు ఇక్కడ గదుల తరహాలో ఏర్పాటు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని, జగనన్న ప్రభుత్వంలో ఎవరు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో గ్రామాల్లోనే సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, అర్బీకేలు, పాకేంద్రాలు, లైబ్రెరీలు నిర్మించామ న్నారు. రోక్యాబీ దర్గాలో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినవేములలో పేదలకు అందని రేషన్ బియ్యం



**నందికొట్కూరు, ఫి బ్రవరి 20,ప్రభాత వార్త:** మండల పరిధిలోని బిజినవే ముల గ్రామంలో గత మూడు నెలలుగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అందడంలేదని మా గోడు ఎవరు పట్టించుకోవడం లేదని దాదాపు 40 మంది కార్డు దారులు సంభంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని వారు వాపోయారు. డీలర్ దగ్గరకు వెళితే యం.డి.యు.లకు సంభంధమని వారి దగ్గరకు వెళితే రేషన్ లేదని బదులు ఇస్తున్నారని, దీంతో మూడు నెలలుగా బియ్యం ఇవ్వడంలేదని, ప్రభుత్వాలు పేదలు ఇబ్బందులు పడకూడదని ఇస్తున్న రేషన్ పక్కదారి పడుతున్నాయని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. రేషన్ విషయంలో గ్రామ సర్పంచ్ సైతం కార్డుదారులకు న్యాయం జరగాలని ప్రయత్నించిన అధికారులు ఆయన పొంతన లేని జవాబులు ఇస్తు పేదల కడుపు మాడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రేషన్ అందని వారికి న్యాయం చేయాలని గ్రామస్తులు తెలిపారు.

**డిప్యూటి తహాసిల్దార్ వివరణ:** బిజినవేములలో కార్డు దారులకు రేషన్ బియ్యం అందడంలేదని మాదృష్టికి వచ్చిందని దీనిపై పై అధికారుల అదేశాల మేరకు యం.డి.యు.కు నోటీసు ఇస్తున్నామని అనంతరం తగు చర్యలు తీసుకొని కొత్తవారిని నియమించడం జరుగుతుందని డిప్యూటి తహాసిల్దార్ తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి - కలెక్టర్ డా జి.సృజన



**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులు,ఆర్వోలతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు నోటిఫికేషన్ రావటానికి ఇంకా సమయం ఉందని అలసత్వం వహించకుండా వారికి కేటాయించిన విధుల నిర్వహణకు ఇప్పటినుండే సిద్ధం కావాలని నోడల్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంబంధించి ఏ విధుల్లో అయినా అలసత్వం పనికి రాదని, నిర్దేశించిన సమయంలో వేగంగా పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కి సంబంధించిన పనులు బాగానే జరుగుతున్నాయని, అయితే కొన్ని శాఖల నుండి ఇంకా సిబ్బంది వివరాల నమోదు పెండింగ్ ఉందని, త్వరితగతిన అన్ని పెండింగ్‌లో ఉన్న శాఖల హెడ్‌లు వారి సిబ్బంది డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మెటీరియల్ మేనేజ్మెంట్ కి సంబంధించి మెటీరియల్ పంపిణీలో పక్కాగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా అక్నాలెడ్జ్మెంట్ తీసుకుని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైనింగ్ మేనేజ్మెంట్‌కి సంబంధించి శిక్షణ నిర్వహించాల్సిన వేదికలు, మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ రోజున ఏ పోలింగ్ కేంద్రంలోనైన ఈవీఎంలు పనిచేయకపోతే వాటిని రీప్లేస్ చేసినట్లయితే, పనిచేయని ఈవిఎం నెంబర్‌తో పాటు మార్చిన ఈవిఏం నెంబర్ వివరాలను వ్రాసుకొని ఈవిఎం మేనేజ్మెంట్ సిస్టం ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్స్పెండిచర్ మానిటరింగ్‌కి సంబంధించి అభ్యర్థుల ప్రచార ఖర్చుకు సంబంధించి అన్ని అంశాలకు రేట్ కార్డ్ రూపొందించాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్స్, ఈటిపిబిఎస్ కి సంబంధించి ప్రతి నియోజకవర్గంలోని 8 డిస్పాచ్ సెంటర్లలో 8 ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా పిఓ, ఎపిఓ శిక్షణ కేంద్రాలు నిర్వహించే ప్రదేశాలలో కూడా ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మీడియా, అబ్జర్వర్, ఫుడ్ తదితర మేనేజ్మెంట్ నోడల్ అధికారులు తీసుకోవలసిన విధులపై కూడా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఆర్వో లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

**-ఉత్తమ వాలంటీర్లను సన్మానించిన ఎంఎల్ఏ..**



**కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి సకాలంలో తెలియజేసి అర్హతను బట్టి లబ్ది చేకూర్చటంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ఉత్తమ సేవలను అందిస్తున్న వాలంటీర్ల సేవలకు వెలకట్టలేమని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. మండల కేంద్రమైన కోసిగిలో ఇంచార్జీ ఎంపీడీవో మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన వాలంటీర్లకు వందన కార్యక్రమంలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్నల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వ పాలనలో మార్పు కొరకు ప్రయత్నిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు.. ఈ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు పథకాలను అందిస్తున్నారని తెలిపారు.. వాలంటర్ ఎక్కడ అవినీతికి పాల్పడకుండా మెరుగైన సేవలు అందిస్తున్నందుకు వారిని అభినందించడం జరుగుతోందన్నారు.. సేవలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు.. వారి సేవలకు భవిష్యత్తులో ఇంకా గుర్తింపు ఇవ్వాలని, వాలంటీర్లకు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.. పార్టీలకు అతీతంగా సేవలు అందిస్తున్న వాలంటీరీ వ్యవస్థపై ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని, అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు.. గతంలో జన్మభూమి కమిటీలలాగా వాలంటీర్ల ఎక్కడా తప్పు చేయలేదని తమ ప్రభుత్వంలో సంక్షేమానికి, వైద్య, విద్యరంగానికి, అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. ముఖ్యంగా గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరిగిందన్నారు.. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు పురస్కార పత్రాంతో పాటు నగదు, మెడల్, ప్రశంస పత్రాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో ఉప తహాశీల్దార్ రుద్రగౌడ్, సచివాలయాల సిబ్బంది, బెట్టన్నగౌడ్, దొడ్డి నరసన్న, కెయి.నరసింహులు, నేలకోసిగి పశువుల లక్ష్మన్న, మూగలదొడ్డి సోమేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఆళ్లగడ్డలో భూమా పాలనపైనే ప్రజల నమ్మకం - మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో మళ్లీ భూమా పాలన రావాలని భూమా పాలనతోనే ఆళ్లగడ్డ అభివద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అమ్మవారిశాల వీధి సత్రం వీధుల్లో ఆమె పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు అని టిడిపి అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు సంవత ్సరాల వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయి రాబోయే ఎన్నికల్లో ప్రతినియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేసి చంద్రబాబును సిఎంను చేసుకునేవిధంగా ఉన్నారన్నారు. ఆళ్లగడ్డలో ఎప్పుడే గానీ మా గడప తొక్కనివారు కూడ మాదగ్గరకు వచ్చి మళ్లీ భూమా పాలన వస్తేనే ఆళ్లగడ్డ ప్రశాంతంగా ఉంటుందని నమ్ముతున్నారన్నారు. వైసీపీ పాలనలో దౌర్జన్యాలను తట్టుకోలేక చాల మంది టిడిపి కండువా వేసుకుంటున్నారనా ్నరు. ఆళ్లగడ్డ ప్రజల నమ్మకానికి కట్టుబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరిస్తు ప్రజాసేవలో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు డా.రాంగోపాల్‌రెడ్డి, లాయర్ శివరామిరెడ్డి, నక్కలదిన్నె శ్రీనివాసులురెడ్డి, గుండా మణి,మాజీ జడ్పీటిసి చాంద్‌బాషా, నారాయణగౌడ్, భాస్కర్‌యాదవ్, రమణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను అభివృద్ధి చేయడమే జగనన్న లక్ష్యం..

**:-దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంఎల్ఏ..**



**కందుకూరు/కామన్‌దొడ్డి, కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవాస్థానం సౌజన్యంతో అందిస్తున్న నిధుల ద్వారా మంత్రాలయం నియోజకవర్గంలోని పలు నూతన దేవాలయాల నిర్మాణానికి సంబందించి మంగళవారం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి భూమిపూజ చేసారు.. కోసిగి మండలంలోని కందుకూరులో రూ.73 లక్షలతో అంజినేయస్వామి దేవాలయం, కామనదొడ్డి గ్రామంలోరూ.40 లక్షలతో శ్రీ ఆంజినేయస్వామి దేవాలయంతో పాటు అర్లబండ గ్రామంలో రూ.40 లక్షలతో రామలింగేశ్వరస్వామి దేవాలయాల నిర్మాణానికి ఎంఎల్ఏ భూమిపూజ చేసారు..కాగా ఇప్పటికే నియోజక వర్గంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన నిధులతో 31 దేవాలయాలను నిర్మించడం జరుగుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెట్టన్నగౌడ్, కెయి.నరసింహులు, అర్లబండ పరశురామ్, తదితరులు పాల్గొన్నారు..

# అసాంఘీక కార్యకలాపాలపై దాడులు -జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాలపై జిల్లా ఎస్పీ ఉక్కుపాదం మోపారు. నేరాలు అరికట్టెందుకు గట్టి చర్యలు చేపట్టారు. మంగళవారం జిలా ్లలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెక్‌పోస్టుల వద్ద సివిల్ పోలీసులు, సెబ్ అధికారులు, తనిఖీలు చేపట్టారు. ఇసుక, గంజాయి, నగదు, నాటుసారా అక్రమ తరలింపుపై విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. డిపిఎల్ 7 కేసులు నమోదు, 145 మద్యం బాటిళ్ల స్వాధీనం అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం 90 ఎంఎల్ మద్యం బాటిళ్లను సీజ్‌చేయడం జరిగింది. ముందస్తు చర్యలో ్ల భాగంగా 8 మందిని అరెస్టుచేస్తు, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నాటుసారా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించామన్నారు. జిల్లాలో భద్రత ట్రాఫిక్ నిబంధన పాటించని 62 మందిపై రూ.23,523లు జరినామా విధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అక్రమాలకు గంజాయి రవాణా విక్రయాలు జరిపితే కేసులు నమోదుచేస్తామని తెలిపారు. తమ ప్రవర్తనలో మార్పురాకపోతే పిడియాక్టు కేసులు మోదుచేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

# ఓటమి భయంతో తీవ్ర నిరాశానిస్పృల్లో ఉన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఓటమి భయంతోనే తీవ్రమైన నిరాశ నిస్పృహల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియని స్థితిలో ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రసాని నాగేశ్వర్‌యాదవ్ అన్నారు. 14 సంవత ్సరాలు ముఖమంత్రిగా పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో తనదైన అభివృద్ధి ముద్ర వేసిన చంద్రబాబు నాయుడు ప్రజలకు, రాష్ట్రానికి ఏమి చేయలేదని చెప్పెదుస్థితికి దిగజారడం జగన్ దివాళాకోరుతనానికి నిదర్శమన్నారు. రాపా ్తడు సభలో జగన్ చెప్పినవన్ని నిజాలే అయితే ఆయన నిజాయితీ పరుడైతే చంద్రబాబునాయుడు విసిరిన సవాల్‌ను స్వీకరించాలని బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. 4 సంవత ్సరాల 10 నెలల కాలంలో రాష్ట్రానికి ఒక్కపరిశ్రమ కూడ తీసుకురాని జగన్ అన్నిరంగాల్లో విఫలమయి మోసపూరితమైన హామిలతో మోసపుచ్చారని రానున్న ఎన్నికల్లో ప్రజలందరు జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మంగళవారం టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిలో భాగంగా కర్నూలు నగరంలోని వెటర్నటి పాలి క్లినిక్ మరియు సాంద్ర గొర్రెల అభివృద్ధి విభాగపు సహాయ సంచాలకుల కార్యాలయం ఎదుట సెల్ఫీ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 20, ప్రభావార్త:** పట్టణ ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నందా ్యల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సూచించారు. నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత పట్టణ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన కూడల్లో రూ.38 లక్షలతో పద్మావతీనగర్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటుచేసి ప్రారంభించారు. నంద్యాల జిల్లాగా రూపుదిద్దుకుంటున్న సమయంలో నగరం దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎస్పీ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పాంషావలి అడ్వకేట్ ప్రతాపరెడ్డి, నాగరాజు, బాబురావు, ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్, టూటౌన్ సిఐ రాజారెడ్డి, ఎస్ఐలు, మున్సిపల్ ఇంజనీర్‌లు రమణమూర్తి, డీఈ జయభారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి

**:- పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్ ్జ కెఈ శ్యాంబాబు**



**తుగ్గలి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్ ్జ కెఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గిరిగెట్ల,అమీనాబాద్ గ్రామాల్లో బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ..కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెఈ శ్యాంబాబుకు శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,మల్లీతో పాటు మరింతమంది నాయకులు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మినీ మేనిఫెస్టోను అందచేసి టిడిపికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిని మరిచిందన్నారు. వైకాపా హయాంలో రాష్ట్ర అభివృద్ధి అంధకారమైందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని తలంచి ప్రతి గ్రామానికి సిసి రోడ్డు,బిటి రోడ్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి గ్రామాలను మరింత అభివృద్ధిలో నడిపించారన్నారు. తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు,ఎస్‌టి సెల్ నాయకుడు వెంకటపతి,మనోహర్ చౌదరి,శ్రీనివాసగౌడ్,మండల ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరి,బిసి సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,భాస్కర్, శ్రీరాములు,మాభాష గిరిగెట్ల, లింగయ్య,ఏకాంబరం,బలరాముడు,మహేష్, రాంబాబు,మామిళ్లకుంట సలింద్ర,ఎల్లప్ప యాదవ్,డీలర్ సుంకన్నతో పాటు మరింతమంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులను ఖండించండి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కర్నూలు ఈనాడు ఆఫీసుపై పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన పార్టీ పేర్కొంది. మంగళవారం ఈనాడు పత్రికలో ఎమ్మెల్యే భూకబ్జాలపై కథనం రావడంతో ఏకంగా అఫీస్‌పైకి దాడికి తెగబడిన ఎమ్మెల్యే అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ పేర్కొన్నారు. అదేవిధంగా రాప్తాడు సిద్దం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడికి పాల్పడిన వైసీపీ గుండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను వైసీపీ నాయకులు అణచివేయడం హేయమైనచర్యగా అభివర్ణించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.